


**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అక్రమాలు జరిగితే ఊరుకోను**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 03 జూన్ , 2025 | పేజీలు : 08

# సంక్షేమం, అభివృద్ధికి తెలంగాణ దిక్సూచి

## యువతే ప్రజాప్రభుత్వ నిర్మాతలు
## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేటప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధికి దిక్సూచిలాగా ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్, జిల్లా ఎస్‌పి నర్సింహా, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా పోలీసులచే గౌరవ వందనం స్వీకరించి, తెలంగాణ తల్లికి, జాతీయ నాయకులకు పుష్పాంజలి ఘటించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటికి పద కొండు సంవత్సరాలు నిండాయని, ఈ రోజు రాష్ట్ర మంతటా తెలంగాణ అవతరణ వేడుకలను వైభవంగా జరుపుకుంటున్నారని, సూర్యాపేట జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమరరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. సూర్యాపేట జిల్లాలో 22వేల యూనిట్ల ఇందిరమహిళ శక్తి పథకానికి పనులు పురోగతిలో ఉన్నవన్నారు. 6408 సభ్యులతో 181 కొత్త స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమీకృత జిల్లా కార్యాలయంలో క్యాంటిన్‌ను మహిళ స్వయం సహాయక సంఘానికి ఇవ్వడం జరిగిందన్నారు. 726 మహిళ సంఘాలకు కుట్టుకేంద్రాలు ద్వారా స్కూల్ యూనిఫాం కుట్టించి 82 లక్షల ఉపాధిని కల్పించడం జరిగిందన్నారు. స్త్రీ నిధి పథకం ద్వారా 2024/25 ఆర్థిక సంవత్సరానికి గానూ 77కోట్ల రుణం అందించి జీవనోపాదుల లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి పెంపుకు దృష్టిసారించి 64 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. 5116 స్వయం సహాయక సంఘాలకు రూ.544 కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజీ మంజూరు చేసిందన్నారు. పేదరిక నిర్మూలన ద్వారా 2025/26 సంవత్సరానికి 883 ఎస్సీ, ఎస్టీలకు రూ.105 కోట్ల టార్గెట్‌గా ముందుకు సాగడం జరుగుతుందన్నారు. జిల్లాలోని గరిడేపల్లి, చిలుకూరు, తిరుమలగిరిలో నూతనంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఒక్కో స్కూల్‌కు 200 కోట్లు నిర్మించేందుకు నిధులు మంజూరు చేసిందన్నారు. హుజూర్‌నగర్‌లో సీతారామగుట్ట వద్ద యువత ఉపాధికోసం శిక్షణ ఇప్పించేందుకు ఏడాది బడ్జెట్‌లో 1435 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రైతు బరోసా కింద ప్రతి ఎకరానికి ఏడాదికి 12వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా పరిధిలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని 2,29,965 ఎకరాలకు, మూసి ప్రాజెక్టు కింద 15,234 ఎకరాలు, శ్రీరాంసాగర్ రెండోదశ ప్రాజెక్టు ద్వారా 2,13,175 ఎకరాలకు, 1036 చెరువులు, కుంటల పరిధిలో 69385 ఎకరాలు, 54 ఐడిసి ఎత్తిపోతల పథకం కింద 54713 ఎకరాలు సాగు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. దీనికి ముందు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, ఆర్డీవో వేణుమాదవ్, డిఆర్‌డివో వివి అప్పారావు, డిఎఫ్‌వో సతీష్‌కుమార్, పశు సంవర్ధక అధికారి శ్రీనివాస్, కల్చరల్ టీమ్ శంకర్, అశోక్, రమేష్‌కుమార్, సిపివో శంకర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పోరాటాల పొద్దుపొడుపు నల్లగొండ

## జిల్లా సర్వోతోముఖాభివృద్ధికి కలిసి పని చేద్దాం : మంత్రి కోమటిరెడ్డి

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం, శంకర్ నాయక్

**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి:** నల్లగొండ అంటే నమ్మకానికి ప్రతిరూపం..పోరాటాల పొద్దుపొడుపు..అలాంటి నల్లగొండ జిల్లాలో పుట్టడం సంతోషకరం..జిల్లాను సర్వోతోముఖాభివృద్ధి చేయడానికి ప్రజాప్రతినిధులు,అధికారులందరూ కలిసి పని చేద్దామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం ఆయన నల్లగొండ పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం, శంకర్ నాయక్ లతో కలసి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం జిల్లా ప్రజలకిచ్చిన సందేశంలో తెలంగాణ రాష్ట్రం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా, రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతోమంది పోరాటాల వల్ల తెలంగాణ సాధించుకోగలిగామని,తాను సైతం తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేయడం జరిగిందని, ప్రజల భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, ఇందులో భాగంగానే తెలంగాణ రైజింగ్ 2047 పేరున పేదల సంక్షేమం కోసం సమగ్ర పాలసీలను రూపొందించిందని, ప్రపంచ స్థాయిలో తెలంగాణను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు. ముందు మంత్రి క్లాక్ టవర్ సెంటర్లో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాల నుంచి అమరులకు నివాళులర్పించారు.ఆదేవిదంగా బాల భవన్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.అభివృద్ధిని తెలిపే విధంగా శకటాల ప్రదర్శన ,స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ రంగాలలో ఉత్తమ సేవలందించిన ఆరుగురికి జిల్లా కలెక్టర్ ప్రశంస పత్రాలు అందజేశారు.ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,జిల్లా ఎస్‌పి శరత్‌చంద్ర పవర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# రైజింగ్ -2047 విజన్‌తో ప్రజా ప్రభుత్వం ముందుకు

## రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి





**ప్రజాపక్షం/యాదాద్రి** : యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుఖేందర్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డిసిపి అక్షాంష్ యాదవ్‌తో కలసి పోలీసు వందనం స్వీకరించారు. తెలంగాణ తల్లి, మహనీయుల చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకావిష్కరణ గావించారు. తదుపరి జిల్లా ప్రగతి నివేదికను ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరుగుచున్న వేడుకలకు విచ్చేసిన జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా న్యాయమూర్తులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, అధికారులకు, అనధికారులకు, పాత్రికేయులకు, విద్యార్థినీ, విద్యార్థులకు ,జిల్లా ప్రజలందరికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల కల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం, ఆరు దశాబ్దాల పోరాటం, అమరవీరుల త్యాగాల ఫలంగా 2014 జూన్ 2న 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడింది. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచస్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాణ్యమైన విత్తనాలను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లాలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 67 మంది విద్యార్థిని, విద్యార్థులకు నిర్మాణ సంస్థ (CSR) రాజేష్ అనూష, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నుండి కైలాస్‌ల వారి సహకారంతో 67 మందికి సైకిళ్లను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి , అడిషనల్ డిసిపి లక్ష్మీ నారాయణ, జెడ్పీ సిఈఓ శోభా రాణి, ఏసిపి రాహుల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబు రావు, ఆర్డీవో కృష్ణా రెడ్డి, డిఆర్‌డిఓ నాగిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/మునగాల:** జూన్ 10,11,12 తేదీలలో హుజూర్‌నగర్ పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో జరిగే సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొక్కిరేణి గ్రామంలో సిపిఎం జిల్లా కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ జిల్లా కమిటి సభ్యులకు మండల కమిటి సభ్యులకు మూడురోజుల పాటు రాజకీయ చైతన్యం కలిగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, నాగారపు పాండు, మట్టపల్లి సైదులు, కోట గోపి, పల్లె వెంకటరెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, కందాల శంకర్‌రెడ్డి, పులుసు సత్యం, వీరబోయిన రవి, వట్టెపు సైదులు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## దైవచింతనతో మానసిక ప్రశాంతత



**ప్రజాపక్షం/మోతె:** శ్రీగంగమ్మ తల్లి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని సర్వారం గ్రామంలో యాదవుల ఆరాధ్యదైవం గంగమ్మ తల్లి జాతర మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రజలందరు సుఖ సంతోషాలతో గంగమ్మ తల్లి అశీస్సులతో మండల ప్రజలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, పాషా, పెద్దగొల్ల ఉప్పల నాగయ్య, మల్లయ్య, భక్తులు, యాదవులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం వెలువర్తి గ్రామానికి చెందిన చెవ్వ మల్లయ్య ముదిరాజ్ అనారోగ్యంతో చాలా రోజుల నుండి బాధపడుతూ మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారికి కనీసం సొంత ఇల్లు కూడా లేదు. దీంతో వారి కుటుంబ పరిస్థితి తెలుసుకున్న ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి వారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకి రూ.5000 అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలువర్తి గ్రామస్తులు, ఏజేఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కళాభారతి నిర్మాణం కోసం మంత్రికి వినతి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నల్లగొండలో సాహిత్య సంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కళాభారతి(ఆడిటోరియం) నిర్మాణం వెంటనే చేపట్టాలని కోరుతూ సోమవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ,సినీమాటోగ్రఫి శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి క్యాంపు కార్యాలయంలో కవులు కళాకారులు కలసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కళాభారతి సాధన సమితి సభ్యులు బక్క పిచ్చయ్య (కోమలి కళా సమితి అధ్యక్షుడు) పున్న అంజయ్య ( సాహితీ మేఖల సంస్థ ప్రధాన కార్యదర్శి)లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కవులు కళాకారులకు ఉమ్మడి జిల్లా కేంద్రమైన నల్లగొండలో తగిన వేదిక లేకపోవడం దురదృష్టకరం అన్నారు. గత మూడు దశాబ్దాలుగా కళాభారతి కోసం పోరాటం జరుగుతూనే ఉందన్నారు. జిల్లా కేంద్రంలో కవులు రచయితలు కళాకారులకు ఒక వేదిక అవసరం ఎంతో ఉందని చెప్పారు అందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే స్పందించి గతంలోని టౌన్ హాల్ మాదిరి కళా కేంద్ర నిర్మాణం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## రైతులు బాగుంటే సమాజం బాగు



**ప్రజాపక్షం/మునుగోడు:** రైతును సంతోషంగా ఉన్నప్పుడే సమాజం బాగుపడుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు సోమవారం మునుగోడులోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులకు నాణ్యమైన విత్తనాల చిరు సంచుల ఉచిత పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రైతులకు నాణ్యమైన విత్తన చిరు సంచులను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలోని శివన్నగూడెం రిజర్వాయర్‌కు నీటిని తరలించే విషయంలో తాను చొరవ తీసుకుని 1800 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశామని అన్నారు.అటు శివన్న గూడెం రిజర్వాయర్ నుండి ఇటు బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్ నుండి మునుగోడు నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు రెండు పంటలు పండించే విధంగా నీరందించటమే ప్రధాన ధ్యేయమన్నారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని నకిలీ విత్తనాలు పంపిణీ చేసే వాళ్ళని సహించబోమన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి లతో పాటు ఏడిఏ వేణు గోపాల్, మానిటరింగ్ అధికారి డాక్టర్ లక్ష్మీ పూజ, అధికారి పద్మజ రైతులు పాల్గొన్నారు.

## భూ భారతిని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ మండలంలోని అన్ని గ్రామాల్లో నేటి ఈనెల 11వ తేదీ వరకు షెడ్యూల్డ్ వారిగా తమ గ్రామాలల్లో జరగనున్న భూభారతి రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ తహశీల్దార్ ఎమ్.నాగార్జున్ రెడ్డి కోరారు. సోమవారం హుజూర్‌నగర్ తహశీల్దార్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం వేపలసింగారం గ్రామ పంచాయతీ,4వ తేదీన బుధవారం హుజూర్‌నగర్,అనుములగూడెం,మాధవరాయుని గూడెం, గోవిందాపురంలకు సంబంధిచిన సదస్సును హుజూర్‌నగర్ టౌన్‌హాల్‌లో,5వ తేదీ గురువారం లక్కవరం గ్రామపంచాయతీ,6వ తేదీ శుక్రవారం అమరవరం,అంజలీపురం కు సంబంధించిన సదస్సు అమరవరం గ్రామపంచాయతీలో,9వ తేదీ సోమవారం బూరుగడ్డ,మర్రిగూడెం,గోపాలపురంలకు సంబంధించిన సదస్సును బూరుగడ్డ గ్రామపంచాయతీలో,10వ తేదీ మంగళవారం మాచవరం,కరక్కాయలగూడెంలకు సంబంధించిన సదస్సు ఎమ్‌పిపిఎస్ మాచవరంలో,11వ తేదీ బుధవారం లింగగిరి,శ్రీనివాసపురం,సీతారామపురంలకు సంబంధించిన సదస్సు లింగగిరి గ్రామపంచాయతీలో ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని వివరించారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో నిర్మిస్తున్న ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య అన్నారు. నల్లగొండకు చెందిన ఉపాధ్యాయుడు ప్రముఖ యోగాచార్యులు మాదగాని శంకరయ్య ఉద్యోగ విరమణ అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పెరుమాళ్ళ ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ మాదగాని శంకరయ్య సామాజిక స్పృహతో, అంకిత భావంతో జీవితమంతా మంచి విలువలతో అందరికీ మార్గదర్శకంగా నిలిచారన్నారు. తేజస్విని సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు పెందోట సోము మాట్లాడుతూ శంకరయ్య దాతృత్వం ఎంతో మంది పేద విద్యార్థులకు మేలు చేకూర్చిందన్నారు. విశ్వం ఫౌండేషన్ అధ్యక్షులు దాసోజు శ్రీనివాస్ మాట్లాడుతూ సహృదయత చిరునవ్వు కలిగిన మాదగాని శంకరయ్య ఉత్తమ ఉపాధ్యాయుడు అని కొనియాడారు. సిలువేరు సాహితీ కళాపీఠం అధ్యక్షులు సిలువేరు లింగమూర్తి మాట్లాడుతూ తెలుగు సంస్కృత భాషలలో పండితుడైన సేవలు ఇకముందు కూడా విద్యారంగానికి ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో రచయితలు శీలం భద్రయ్య, డాక్టర్ సాగర్ల సత్తయ్య, డాక్టర్ కనకటి రామకృష్ణ పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ప్రమాద బీమా చెక్కు అందజేత

**ప్రజా పక్షం/ నల్లగొండ టౌన్:** గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో రోడ్ యాక్సిడెంట్లో మరణించిన నల్లగొండ పట్టణం 26వ వార్డు చెందిన మహమ్మద్ అబ్బాస్ అలీకి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండటం వల్ల బిఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా స్కీం లో వీరికి రెండు లక్షల రూపాయలు మంజూరైనవి ఇట్టి బీమాకు సంబంధించిన రెండు లక్షల చెక్కును మృతుడు మహమ్మద్ అబ్బాస్ అలీ కుమారుడైన మహమ్మద్ వాసిం ఆబిద్‌కు మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ రామచంద్రనాయక్, చీర పంకజ్ యాదవ్, అభిమన్యు శ్రీనివాస్,బక్క పిచ్చయ్య,పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్,మారగొని గణేష్,జమాల్ ఖాద్రి తదితరులు ఉన్నారు.

## నేడు రెవెన్యూ సదస్సులు

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** నేటి నుండి 19వ తేదీ వరకు పిఏపల్లి మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించ నున్నట్లు తహసిల్దార్ బి.జయశ్రీ తెలిపారు.3న మల్లాపురం గ్రామంలోని ఎంపిపిఎస్‌లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు,4వ తేదీన వద్దిపట్ల గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో,5న పిఏపల్లి లోని తహసిల్దార్ కార్యాలయంలో,6న మేడారం గ్రామంలోని ఎంపియుపిఎస్‌లో,9 న దుగ్యాలలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో,10న తిరుమలగిరిలో,11న పెద్దగట్టు లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో,12న నంబపురం లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో,13న అజ్మాపురం లోని గ్రామపంచాయతీలో,16న ఎల్లపురంలోని ఎంపీపీఎస్‌లో,17న పెద్దగుమ్మడం లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో,18న పావురాలగట్టు లోని గ్రామపంచాయతీ కార్యాలయం లో,19న వివి పహడ్ లో గ్రామ సభలు నిర్వహించనునట్లు తెలిపారు.

## విద్యార్థులకు సన్మానం



**ప్రజాపక్షం /హాలియా:** ఈ ఏడాది నిర్వహించిన పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కావాల్సిన 30 మంది విద్యార్థులకు హాలియా పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోమవారం హాలియా పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో గత మార్చి నెలలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షలు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ పాఠశాలలకు చెందిన 30 మంది విద్యార్థులకు హాలియా సీఐ జనార్దన్ గౌడ్, ఎస్సై సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో హాలియా తాసిల్దార్ రఘు, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, ఎంఈఓ గుండా కృష్ణమూర్తి, ప్రైవేట్ పాఠశాలల యజమానులు రవీందర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం పంపిణీ



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇటీవల పలు రోడ్డు ప్రమాదాలలో గాయపడి క్షతగాత్రులై ఇబ్బంది పడుతు న్నటువంటి మండల కేంద్రానికి చెందిన గట్టు అశోక్,బుశిగంపల శివ నారాయణ గౌడ్ కు మండల కేంద్రానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్ 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల విజయ్, గర్దాసు లింగయ్య, ఎలిమినేటి వెంకటేష్, మజ్జిగ నరేష్, కదిరే నవీన్, లోడి మహేష్ పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు







**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను సోమవారం పట్టణంతోపాటు ఆయా మండలాల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక కళాభారతిలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రాజశేఖర్రాజు, తహసీల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తహసీల్దార్ శ్రీనివాస్శర్మ, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ ఎండి.యూసుఫ్, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ బలరాం, ఆయా పోలీస్ స్టేషన్లలో సీఐలు, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్రావు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ఆయా పార్టీల నాయకులు, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.







**ప్రజాపక్షం/హుజూర్నగర్:** ఎన్నో పోరాటాలతో,త్యాగాలతో కొట్లాడి తెచ్చుకున్న కోటి రతనాల వీణ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను హుజూర్నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు,ప్రైవేటు కార్యాలయాలు,వివిధ రాజకీయ పార్టీ కార్యాలయాలలో జెండా ఆవిష్కరణలు చేశారు. అలాగే ఆర్డీఓ శ్రీనివాసులు చేతులు మీదుగా పలువురు విద్యార్థులకు నోట్బుక్లు,పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాధిక అరుణ్కుమార్ ధేశ్ముఖ్, తహశీల్ధార్ నాగార్జున్ రెడ్డి,ఎమ్పిడిఒ లావణ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్ జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మార్పులు



వచ్చాయని, అభివృద్ధి జరిగిందని,న్యాయ వ్యవస్థ ప్రజలకు అందుబాటులో వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, అడిషనల్ పిపి సిలివేరు వెంకటేశ్వర్లు, ఎజిపి సంపేట సుధాకర్, సీనియర్ న్యాయవాదులు ఎస్.రాధకృష్ణమూర్తి, మేకల వెంకట్రావ్, వెంకటేశ్వరరావు, కొడురి వెంకటేశ్వరరావు, గట్ల నర్సింహరావు, యశ్వంత్, నాళం రాజన్న పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడ:** కెసిఆర్తోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిందని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్ఛార్జి బొల్లం మల్లయ్యయాదవ్ అదేశానుసారం సోమవారం కోదాడ పట్టణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని బిఆర్ఎస్ నాయకులు పయిడిమర్రి సత్యబాబు, షేక్ నయీం లు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయజెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని అనంతగిరి రోడ్డులో తెలంగాణ తల్లి, కొండా లక్ష్మ ణ్బాపూజీ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పయిడిమర్రి సత్యబాబు, ఎస్కె నయీం, మేదర లలిత, కందుల చంద్రశేఖర్, మామిడి రామారావు, అల్వాల వెంకట్, బత్తుల ఉపేందర్, కాసాని మల్లయ్య, సంగిశెట్టి గోపాల్, కర్ల సుందర్బాబు, ,చీమ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మునగాల:** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల కెసిఆర్తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని బిఆర్ఎస్ నాయకులు నెమ్మాది రామారావు, వేనేపల్లి రమేష్బాబు లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని బరాఖత్గూడెం గ్రామంలో బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిరికొండ వీరయ్య, షేక్ రంజాన్, పవన్నాయక్, మొలుగూరి నాగరాజు, చల్లా సైదులు, రాంబాబు, కొప్పుల వీరమ్మ, సురేష్నాయక్, చల్లా వెంకటయ్య, లింగరాజు, గౌసిద్దీన్, కనకయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** తొలి దశ, మలిదశ ఉద్యమకారుల త్యాగ ఫలితమే నేటి మన తెలంగాణ అని జిల్లా బిఆర్ఎస్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కౌన్సిల్ సభ్యులు బండారు రాజా తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ఘనంగా సన్మా



నించారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శ్రీనివాసగౌడ్, తూడి నర్సింహరావు, బెల్లంకొండ యాదగిరి, ఎలుగూరి రమాకిరణ్, విజయ్, శరణ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని బిజేపి పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయజెండాను బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం బిజేపి జెండాను బిజేపి జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నర్సింహా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, ఎండి అబిద్, రంగినేని లక్ష్మ ణ్రావు, రంగరాజు రుక్మారావు, సలిగంటి శ్రీనివాస్,సైదిరెడ్డి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలో తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘణంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా అధికారులు, బాధ్యులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణనాయక్, ఎంపిడిఓలో ఎంపిడిఓ జయలక్ష్మి , మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ దండు శ్రీను, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ ధర్మ, జడ్పిహెచ్ఎస్ ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు మాధవి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో చైర్మన్ నర్రా వినోదమోహన్రెడ్డిలు ఆవిష్కరించారు.



**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** ఉమ్మడి పీఏపల్లి మండలంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల ముందు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ హాలియా:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను హాలియా మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హాలియా మున్సిపాలిటీలో కమిషనర్ రామ దుర్గా రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుజాత, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, ఎడవెల్లి నరేందర్ రెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, చెరుపల్లి ముత్యాలు, జూపల్లి శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, అనువరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోతె:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం మోతె మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వెంకన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, ఆర్ఐ కరుణాకర్, ఏపీవో నగేష్, ఎపీఎం వెంకయ్య, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండలకేంద్రంలో తహశీల్దార్, పోలీసు స్టేషన్, మండలపరిషత్ కార్యాలయాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శేషగిరి రావు, పోలీసు స్టేషన్ లో ఎస్ఐ వెంకట్ రెడ్డి, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శంకరయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలపార్టి అద్యక్షులు నిమ్మనగోటి జోజి ,బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండలపార్టి అద్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంను సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు, డాక్టర్ పర్సరాంబాబులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ శాఖ అధికారులు, మోప్మా, పారిశుద్ధ్య, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జుట్టుకొండ సత్యనారాయణ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : తెలంగాణ రాష్ట ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భువనగిరిలోని జిల్లా కేంద్ర గ్రంథాలయ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఆవేస్ చిస్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎం సుధీర్, ధర్మశాల కమిటీ చైర్మన్ ఎం కృష్ణ మూర్తి, జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు బి.వెంకటనర్సింగ్ నాయక్, కె.వెంకటేశం, వేణు గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రావు, వి.కృష్ణ యాదవ్, ఎం.బాలేశ్వర్, ఏ.నరసింహా రావు, అంజయ్య, పాఠకులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండలం కేంద్రంలో ఎంపీడిఓ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రముల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసి లబ్దిదారులకు పంపిణీ చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. దశలవారీగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయి ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పాల్గొన్నారు.

## నేటి నుండి గ్రామ సభలు

**ప్రజాపక్షం/బీబీనగర్** : భూ భారతి చట్టం అమలు లోనికి వచ్చిన తర్వాత భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యు గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల రెవెన్యు తహశీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. ఈ సభలు నేటి నుండి ఈ నెల 19వ తేది వరకు నిర్వహించబడతాయని, ఈ అవకాశాన్ని భూసమస్యలు ఉన్న ప్రతీ ఒక్కరూ గ్రామ సభలకు హాజరై పరిష్కరించుకోగలరని కోరారు.

## చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/బీబీనగర్** : బీబీనగర్ మండలంలో కళ్యాణ లక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సోమవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి వరం లాంటిదని, అదేవిధంగా సీఎం సహాయనిది నిధి పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీవో వైస్ శ్రీనివాస్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలో నేటి నుండి ఈనెల 11 వరకు గ్రామాల వారీగా భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని రైతులు భూ సమస్యలు ఉన్నట్లయితే రైతులు దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అపరేషన్ సిందూర్ ఘటన చారిత్రాత్మకం




**ప్రజాపక్షం/కోదాడ:** పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులను మట్టు పెట్టేందుకు త్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ఘటన చారిత్రాత్మకమని విశ్రాంత ఐఏఎస్ అధికారులు ఎంవిరెడ్డి, బుర్రి రామయ్యలు అన్నారు. సోమవారం హైద్రాబాద్‌లో చైతన్యపూరి అపోలో కాన్ఫరెన్స్ హాల్‌లో కోదాడ ప్రవాస ఆత్మీయ సమితి, సెల్యూట్ టు సోల్జర్స్ పేరుతో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. దేశ భద్రత రక్షణలో త్రివిధ దళాలు నిబద్ధతతో పనిచేశాయని వారి సేవలను గుర్తించాలన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న మేజర్ సాయిభార్గవ్ తన అనుభావలను వివరిస్తూ పాకిస్తాన్ డ్రోన్లను ఎలా తిప్పి కొట్టామో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఆర్మీ అధికారులు స్వర్ణరెడ్డిస్వామి, నర్సింహారెడ్డి, రామనాధం, సుదర్శన్, దయాకర్‌రెడ్డి లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అపోలో అకాడమి డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ మధుసూదన్, చైతన్యపూరి ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వరరావు, కోదాడ ఆర్పిఎస్ సమితి సభ్యులు అంజయ్య, శ్రీనివాస్, కళింగరావు తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం )** : మండలంలోని సింగారం గ్రామంలో విధ్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మందుల వెంకటయ్యకు చెందిన పూరి గుడిసె పూర్తిగా దగ్ధం అయినట్లు గ్రామస్తులు తెలిపారు. సోమవారం మద్యాహ్నం మందుల వెంకటయ్య పూరిగుడిసె నుండి మంటలు వస్తుండటంతో గమనించిన ఇరుగుపొరుగు వారు వెంకటయ్యకు సమాచారం ఇచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. కూలీ పనికి వెళ్లిన వెంకటయ్య వచ్చి చూసే సరికి గ్రామస్తులు మంటలు ఆర్పివేసే ప్రయత్నం చేసిన మంటలు పెద్దయెత్తున ఎగిసిపడి గుడిసె పూర్తిగా దగ్ధం అయ్యింది. కళ్ళముందే తను తలదాచుకునే నివాస గుడిసె భూడిద అవుతుంటే వెంకటయ్య కుటుంభం కట్టు బట్టలతో మిగిలి రోదిస్తూ రోడ్డుపై నిల్చుండి పోయారు. బాధితుడు వెంకటయ్య మాట్లాడుతూ తాను కూలీ నాలి చేసుకుని దాచుకున్న రూ.38000తో పాటు రూ.60,000 విలువగల షైన్ బండి, వంట సామాగ్రి, బియ్యం సుమారు 3 క్వింటాళ్లు, బట్టలు, సర్టిఫికెట్స్ పూర్తిగా కాలి బూడిద అయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల ఇంచార్జీ మందుల లింగ స్వామి మాదిగ, మందుల కృష్ణ మాదిగ, విజయ్ మాదిగ, మహిపాల్ మాదిగలు మాట్లాడుతూ నిరుపేద దళిత కుటుంబానికి చెందిన వెంకటయ్య కుటుంబాన్ని ప్రభుత్వం పెద్ద మనసుతో మానవతా దృక్పథం తో అన్ని రకాలుగా చేయుత నివ్వాలని కోరారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం)** : భువనగిరి పట్టణ వాసి డాక్టర్ అతికం పాండరీ దంపతుల స్మారకార్థం వారి కుమారుడు ఎన్నారై డాక్టర్ అతికం గిరి ఆర్థిక సహకారంతో కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా కల్లుగీత కార్మిక సంఘం చొరవతో ఆత్మకూరు కల్లుగీత సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గౌడ సంఘం కార్యాలయంలో గీత వృత్తిలోని మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు మాట్లాడుతూ చేతి వృత్తులలోనే అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని అట్టి వృత్తిలో పనిచేస్తున్న గీత కార్మికుల కుటుంబాలు దిన దిన గండంగా బతుకును వెల్ల దీయడం జరుగుతుందని జీవనోపాధి కోసం గత్యంతరం లేని పరిస్థితులలో వృత్తిలో కొనసాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని మహిళలంతా ఉపయోగించుకొని వారి జీవితాల్లో మార్పు తీసుకొచ్చే విధంగా ఉండాలని ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ఎన్ఆర్ఐ డాక్టర్ అతికం గిరికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ప్రతినిధులు నాతి శ్రీనివాస్‌కి నాతి గణేష్ లను అభినందించారు. గౌడ సంఘ అధ్యక్షులు పంజాల నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నాతి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి బొడిగే వెంకన్నగౌడ్, డైరెక్టర్ లు రంగ స్వామి,బూడిద నాగరాజు, బత్తిని నర్సింహ, మాజీ అధ్యక్షులు పోనాగని జహంగీర్ గౌడ్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు ఎస్ఐ రమేష్ చర్యలు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి మండల కేంద్రం మీదుగా జాతీయ రహదారి 167 ఏర్పడిన తర్వాత చౌరస్తాలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. ఇటీవల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన అజ్మీర రమేష్ సోమవారం చౌరస్తాలోని దేవరకొండ బస్ స్టాప్ మూల మలుపు వద్ద, హైదరాబాద్ రోడ్డు మూల మలుపు వద్ద షాపుల ముందు ఉన్నటువంటి రేకులను తొలగించేసి, జేసిబిలతో రోడ్డుపైకి విస్తరించిన కూరగాయల దుకాణాలను తొలగింపజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దుకాణ దారులు షాపులలోనే వ్యాపారం నిర్వహించుకోవాలని, షాపులను దాటి రోడ్డు మీదకు వచ్చి రహదారిని ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేసినట్లయితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ నియంత్రణకు వాహన దారులు, వ్యాపారస్థులు, ప్రజలు సహకరించాలని కోరారు.



## విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలి

**ప్రజాపక్షం/కోదాడ:** ప్రతి ఒక్కరు శారీరక వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యాయాయం తోటే చక్కటి ఆరోగ్యం లభిస్తుందని కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో జరిగిన రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఆధునిక జీవన విధానం, ఆహార పదార్థాల కల్తీ, ఉరుకుల పరుగుల జీవితాలతో మానసిక ఒత్తిడి వల్ల అనేక అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వ్యాయమం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు రావెళ్ల సీతరామయ్య, వేనేపల్లి శ్రీనివాసరావు, జగన్‌మోహన్‌రావు, పందిరి రఘువరప్రసాద్, విద్యాసాగర్, గడ్డం నర్సయ్య, వరప్రసాద్ పాల్గొన్నారు.

## బాండ్ పత్రాలు పంపిణీ



**ప్రజాపక్షం/మోటకొండూరు** : యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెంలో కల్లుగీత వృత్తి చేస్తున్న గీతా కార్మికులు 26 మందికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ప్రతినిధి నాతి శ్రీనివాస్,నాతి గణేష్ గారాల సహకారంతో కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున కేంద్ర ప్రభుత్వ పోస్ట్ ఆఫీస్‌లో ప్రమాద బీమా పథకాన్ని వారికి చేయించారు.ఈ పథకంలో ఎలాంటి ప్రమాదాల సందర్భంగా ఆయిన వారి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక భరోసా కల్పించబడుతుంది. ఈ సందర్భంగా వారికి పాలసీ పత్రాలు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మోటకొండూరు మండల అధ్యక్షులు బొడిగ బిక్షపతి, ముత్తిరెడ్డిగూడెం స్థానిక సొసైటీ అధ్యక్షులు బొడిగ వెంకన్న, గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొమ్మగాని ప్రభాకర్, గ్రామ గీత కార్మిక సోదరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌లో ఎటిసి-ఐటిఐ దరఖాస్తులు

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్** : 2025/2026 విద్యా సంవత్సరానికి ఏటిసి (అడ్వాన్డ్స్ టెక్నాలజీ సెంటర్స్),ఐటిఐలలో అడ్మిషన్ల కొరకు నోటిఫికేషన్ జారీ అయినందున అడ్మిషన్‌ల కొరకు మొదటి విడత దరఖాస్తుల స్వీకరణ ఆన్లైన్‌లో ఈనెల 2 నుండి ప్రారంభమయ్యి జూన్ 21 వరకు అప్లై చేసుకునే అవకాశం ఉన్నందున అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్ లను యస్.యస్.సి., కుల ధృవీకరణ, బోనఫైడ్ స్టడీ కనీసం 1 నుండి 7 తరగతుల వరకు, తెలంగాణలో చదివి ఉంటే వాటిని ఆన్లైన్ లో మీ ఫోటోతో స్కాన్ చేసి అప్ లోడ్ చేయాలని ఐ.టి.ఐ ల జిల్లా కన్వీనర్, కళాశాల ప్రిన్సిపల్ ఎ. నర్సింహ్మా చారి సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు గాను 10వ తరగతి ఉత్తీర్ణత లేదా ఫయిల్ అయిన విధ్యారిని విద్యార్థులు ఈవెబ్సైట్లో తెలంగాణ గౌట్ ఇన్ అనే వెబ్సైటు లో మొబైల్ నెంబర్ తో రిజిస్టర్ చేసుకొని తెలంగాణ లోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐ.టి .ఐ లలో ఒకే ఒక్క రిజిస్ట్రే షన్ తో అప్లై చేసుకొనే అవకాశం ఉంటుంది, అలాగే మీకు నచ్చిన 1 సంవత్సరం లేదా 2 సంవత్సరం ట్రేడ్స్ కుడా ప్రాధాన్యత ఆధారంగా వివిధ ట్రేడ్ లలో ఎక్కవ ఆప్షన్ ఎంచుకోగలరనీ సూచించారు.విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వాడవాడలా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం





**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, డిఆర్‌డిఏ వివి అప్పారావు, జడ్పి సిఇవో శిరీష పాల్గొన్నారు.
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో జిల్లా ఎస్‌పి కె.నర్సింహ పోలీస్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి రవీందర్‌రెడ్డి, ఎఆర్ అదనపు ఎస్‌పి జనార్ధన్‌రెడ్డి, సూర్యాపేట డిఎస్‌పి ప్రసన్నకుమార్, ఎఆర్ డిఎస్‌పి నర్సింహాచారి, ఎవో మంజూభార్గవి, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్, సెక్షన్ సూపరిండెంట్ విజయ్, ఎస్‌ఐ లు ఆంజనేయులు, ఏడుకొండలు, యాకుబ్, సైదులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ డి అంజన్ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేసి మున్సిపల్ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమములో భాగంగా ఆయన 100 రోజుల కార్యాచరణలో భాగంగా 2నుండి ఈ నెల 10 వరకు మునిసిపల్ ఆఫీస్ నుండి నేతాజీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సూపర్వైజర్ రాజేష్, అసిస్టెంట్ ఇంజనీర్ ఇతర సిబ్బంది మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, మెప్మా సిబ్బంది మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** :మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ అన్ని వర్గాల త్యాగాల ఫలితం వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆ ఘనత ప్రజలందరితోపాటు బిఆర్‌ఎస్ పార్టీకే దక్కుతుందని ఆ పార్టీ మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిలువేరు బాల నర



సింహ, గోనిగంటి మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.
మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ అన్ని శాఖల ఆఫీసుల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దారు నాగేశ్వరరావు రెవెన్యూ ఇన్స్పెక్టర్స్ గుత్తా వెంకటరెడ్డి,సత్య నారాయణరెడ్డి, మండల పరిషత్ సూపరింటెండెంట్ సత్య నారాయణ రెడ్డి, ఎస్‌ఆర్‌టి సిబ్బంది వైయస్ చక్రవర్తి స్వామి రెవెన్యూ, మండల పరిషత్, వివిధ కార్యాలయ ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వలిగొండ** : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలు వలిగొండ మండలంలో ఘనంగా నిర్వహించారు. వలిగొండ ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి జగన్నాథ రావు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ ఉత్సవాలలో ఎంపీడీవో డి. జితేందర్ రెడ్డి, తహసిల్దార్ దశరథ, పర్యవేక్షకులు, ఎండీ. నిరంజన్, ఏపీఓ పురుషోత్తం, ఏపిఎం జానీ గారు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.
**ఎమ్మార్వో కార్యాలయంలో** : వలిగొండ మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో దశరథ జాతీయ జెండాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, గౌరవ సలహాదారు బత్తిని సహదేవ్ జిల్లా కార్యదర్శి కదిరేని స్వామి,వలిగొండ మండల మహిళా విభాగం అధ్యక్షులు ఐటి పాముల పుష్ప వలిగొండ మండల కోశాధికారి కొండూరు సత్తయ్య తెలంగాణ ఉద్యమ కళాకారుల యాదాద్రి భువనగిరి జిల్లా సలహాదారు ఎదురుగట్ల యాదగిరి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరి** : భువనగిరిలో భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీన్ రెడ్డి, పోతంశెట్టి రవీందర్, చందుపట్ల వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, జాయినపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, చందా మహేందర్ గుప్తా, పట్నం కపిల్, నల్లమాస వెంకటేశ్వర్లుపాల్గొన్నారు.
**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తహసిల్దార్ మమత, సీనియర్ అసిస్టెంట్ జానయ్య, ఆర్‌ఐలు జుబరుద్దీన్, కట్ట పాండు, మండల సర్వేయర్ శంకర్,మరియు సిబ్బంది





పాల్గొన్నారు.
**ప్రజాపక్షం /మునుగోడు:** తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మునుగోడు లోని ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి



రాజ్ గోపాల్ రెడ్డి జాతీయ జెండాని ఆవిష్కరించారు.
**ప్రజాపక్షం/ నాంపల్లి:** మండలం కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మండలాధికారులు పంచాయతీ కార్యదర్శులు వివిధ పార్టీల నాయ



కులు తదితరులు పాల్గొన్నారు.
**ప్రజాపక్షం/నందికొండ:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం నందికొండ మున్సిపాలిటీలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుద్ద వనంలో బుద్ధవనం ఓఎస్డి సుధన్ రెడ్డి, ఈ ఓ శాసన, విజయవిహార్ లో మేనేజర్ కిరణ్, అటవీ శాఖ కార్యాలయం లో ఎఫ్ ఆర్ ఓ రాఘవేంద్ర రావు, విజయపురి పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ సంపత్, డ్యామ్ సర్కిల్ కార్యాలయంలో ఇంచార్జి ఎస్ ఇ మల్లికార్జున రావు, ఎస్ పీ ఎఫ్ కార్యాలయం లో ఆర్ ఐ శ్రీనివాస్ రావు, సెయింట్ జోసఫ్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సిస్టర్ లలిత, బీసీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రవికుమార్‌వీరంతా తమ కార్యాలయాల్లో జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు.




**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలంలో పార్టీలకతీతంగా తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ తాహసిల్దార్, ప్రజా పరిషత్, సబ్ రిజిస్టర్ కార్యాలయాలతో పాటు పిఎసిఎస్, గ్రామపంచాయతీ ప్రాంగణాలలో జనగణమన అని జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలికాంతారెడ్డి, బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుట్టల కృపయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాల్లో సోమవారం నిర్వహించారు, తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ జె శ్రీనివాస్, పోలీస్ స్టేషన్లో సిఐ దూది రాజు, ఎంపిడిఓ కార్యాలయంలో సిజి మున్నయ్య, వివిధ ప్రభుత్వ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులు జెండాను ఎగురవేశారు.



**ప్రజాపక్షం/మోటకొండూరు** : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మోటకొండూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల వద్ద జాతీయ జండాలు ఎగరవేసి ఘనంగా తెలంగాణ వేడుకలు జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఇందిర, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నాగ దివ్య, పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ ఉపేందర్ యాదవ్, వ్యవసాయాది కార్యాలయంలో ఎఓ రమాదేవి తదితరకార్యాలయాలలో ఉన్నతాధికారులు, గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జండాలు ఆవిష్కరించారు.



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లావణ్య, మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి రాజారాం, గ్రామపంచాయతీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు నాయక్, అఖిలపక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి, బీసు చందర్ గౌడ్, యాస ఇంద్రారెడ్డి, నరేందర్ గుప్తా, యాస కవిత, జె.నగేష్, అనంతరెడ్డి పాల్గొన్నారు.
**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండల వ్యాప్తంగా సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలేపల్లి ఎక్స్ రోడ్డులో చిత్రియాల సహకార సంఘం కార్యాలయంలో పిసిసి సభ్యులు, పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అంకులు, తిరుపతిరెడ్డి, తిరుపతయ్య, చంద్రయ్య, కార్తీక్‌రెడ్డి, రమేష్, హరీష్, ఆంజనేయులు, యాదయ్య, వెంకటయ్య, లోక్యనాయక్, శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణ గౌడ్, శంకర్, సైదులుపాల్గొన్నారు.



# ప్రజాపాలనలో అందరికీ సంక్షేమ ఫలాలు



**ప్రజాపక్షం/దేవరకొండ;** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం దేవరకొండ పట్టణంలోని ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ . ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందనున్నాయని అన్నారు. అనంతరం ఎంపిడివో, మునిసిపల్ , ఆర్డివో కార్యాలయం వద్ద జెండా కార్యక్రమంలో ఎంఎల్ఏ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డివో రమణారెడ్డి, తహశీల్దార్, ఎంపిడిఓ డానియల్, కమిషనర్ సుదర్శన్, సిరాజ్‌ఖాన్, ఆలంపల్లి నర్సింహా, అరుణసురేష్‌గౌడ్, శ్రీధర్‌రెడ్డి, రహత్‌అలి, వెంకటేశ్వర్లు, డా, వేణుధర్‌రెడ్డి పాల్గొన్నారు.














**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించి రాష్ట్రం వ్యాప్తంగా విగ్రహాలు ఏర్పాటు చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ లు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పాల కేంద్రం వద్ద ఉన్నటువంటి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు పొత్తబత్తుల సత్యనారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపోలు దత్త గణేష్, గుండు వెంకటేశ్వర్లు,నేలపట్ల సత్యనారాయణ,జేరిపోతుల రమేష్ గౌడ్,పుట్టా వెంకన్న,శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో** : కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరచుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లబోతు భాస్కరరావు, బండ నరేందర్ రెడ్డిల తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు, చీర పంకజ్ యాదవ్, బొర్ర సుధాకర్, జేపీసీ చైర్మన్ జి వెంకటేశ్వర్లు,మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి పాల్గొన్నారు.

**శాంతి భద్రతల పరిరక్షణకై కృషి** : రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రజా రక్షణే ధ్యేయంగా శాంతి భద్రతల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేస్తామని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయం లో జిల్లా ఎస్పి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి, ఏ.ఆర్ డిఎస్పి శ్రీనివాస్, సిఐలు,ఆర్ఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

**జిల్లా పరిషత్ జిల్లా కార్యాలయంలో** : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగాంగా సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగరవేసి అధికారులతో సమావేశమయ్యారు. జిల్లా కలెక్టర్ మున్సిపాలిటీ పరిధిలో రానున్న 100 రోజులలో చేపట్టనున్న కార్యక్రమాలపై రూపొందించిన కార్యాచరణ ప్రణాళికపై ఏర్పాటు చేసిన ర్యాలీని మున్సిపల్ కార్యాలయంలోప్రారంభించి, ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ,పిడి రాజకుమార్, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, తదితరులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

**తెలంగాణ జన సమితి** : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వీరుడు శ్రీకాంతాచారి,అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలితో నివాళులు అర్పించిన అనంతరం తెలంగాణ జన సమితి నల్లగొండ జిల్లా కార్యాలయంలో జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండె బోయిన నాగేశ్వరావు, జిల్లా బాధ్యులు జగన్నాథం, కిరణ్, వెంకట్ రెడ్డి, జేపీసీ నాయకులు డాక్టర్ నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి గుండాల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను అధికారులు, నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హరిష్‌రావు, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో దేవేందర్‌రావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సైదులు, వెటర్నరీ ఆసుపత్రిలో డా. యాకుబ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా. హైమావతి, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ రాము, కస్తూర్బాగాంధీలో ప్రిన్సిపాల్ విజయ లక్ష్మీ, పిఏసిఎస్ కేంద్రంలో చైర్మన్ బిక్షం, ఆయా గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, వివిధ పార్టీ కార్యాలయాల ముందు జాతీయ జెండాలను ఎగరవేసి ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు జరుపుకున్నారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో అధికారులు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఈవో డాకునాయక్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కురి వేమన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి శివ, మాజీ వార్డు సభ్యుడు కైసర్ ఖాన్, బొడిగె శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : ఉగ్రవాదం అంతమే భారత దేశం లక్ష్యమని ఉప్పొంగిన దేశభక్తితో బిజెపి పార్టీ పోచంపల్లి మండల పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో త్రిరంగ్ యాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ నర్సయ్య గౌడ్ హాజరయ్యారు. సందర్భంగా అంబేద్కర్ విగ్రహం నుండి నేతాజీ చౌరస్తా వరకు జాతీయ జెండాలు ఎత్తి ఊపుతూ పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మాయ దశరథ, జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ఏలే చంద్రశేఖర్, ఎన్నెం శివకుమార్, చిక్క కృష్ణ, సుర్కంటి రంగారెడ్డి, గంజి బసవలింగం టౌన్ అధ్యక్షుడు డబ్బికారు సాహెష్, చెరుకు వెంకటేశం, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 100 రోజుల కార్యాచరణపై ర్యాలీ

**ప్రజాపక్షం/చిట్యాల:** మున్సిపాలిటి కేంద్రాలలో జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు 100 రోజులలో చేపట్టాల్సిన కార్యాచరణపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు సోమవారం నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాచరణ గురించి మున్సిపల్ కమీషనర్ దండు శ్రీను వివరిస్తూ రాబోయే మూడు నెలల కాలంలో పట్టణంలో ప్రజల అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజలకు కావల్సిన మంచి నీటి వసతి, మురికి కాలువలు, వీధి దీపాలు, వీధుల పరిశుభ్రత, నీటి ట్యాంకులను శుద్ధి చేయుట, ప్లాస్టిక్ కవర్ల నిషేధం, డెంగ్యూ, మలేరియా లాంటి రోగాల నివారణ, హెల్త్ క్యాంపుల నిర్వహణ లాంటి కార్యక్రమాలను రూపొందించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు, కాంగ్రెస్ నాయకులు జడల చిన్నమల్లయ్య, రెమిడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, షేక్ ఇబ్రహీం, సిలివేరు శేఖర్, జిట్ట చంద్రకాంత్, సిపిఐ నాయకులు బొల్లూరి లింగయ్య, గుండాల సత్తయ్య, సిపిఎం నాయకులు జిట్ట నగేష్, బిఆర్ఎస్ నాయకులు కూరెళ్ళ లింగస్వామి, సత్యనారాయణ, బిజెపి నాయకులు మాస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## స్కూల్‌కు స్థలం పరిశీలించిన కలెక్టర్

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాలలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు దేవరకొండ నియోజకవర్గంలో నిర్మించదలిచిన స్కూల్‌కు సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొల్‌ముంతల్‌పహాడ్ గ్రామ పరిధిలోని 202 సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్డివో ఎస్. రమణారెడ్డి, తహశీల్దార్ నరేందర్, ఎంఆర్ఐ శ్రీనివాస్, తదితర అధికారులు ఉన్నారు.

## నిత్య యోగా చేయండి

**ప్రజాపక్షం/చిట్యాల:** ప్రతి ఒక్కరు నిత్య యోగా అలవాటు చేసుకుని ఆరోగ్యమయమైన జీవితాన్ని పొందాలని నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపల్ కమీషనర్ దండు శ్రీను అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నుజాహత్ ఫాతిమా, మెడికల్ ఆఫీసర్ తయ్యబా కౌసర్, యోగా ఉపాధ్యాయులు కంది భజరంగ్ ప్రసాద్, వైష్ణవి, ఫార్మసిస్ట్ సరిత పాల్గొన్నారు.



## ఎస్ఐ రమేష్‌ను సన్మానించిన నాయకులు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఇటీవల కొండమల్లేపల్లి ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన అజ్మీర రమేష్‌ను సోమవారం బిఆర్ఎస్ నాయకులు పోలీస్‌స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఎస్ఐని కోరారు. ఈకార్యక్రమంలో రైబసా మాజీ అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు రమావత్ తులసిరాంనాయక్, మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగంయాదవ్, మాజీ ఎంపిటిసి శంకర్‌నాయక్, రావుల వెంకటయ్య, ముడిగె శేఖర్‌యాదవ్, తోటపల్లి వెంకటేష్, పాండు, కోటేష్, శ్రీను పాల్గొన్నారు.





## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ఉండవెల్లి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అధికారులు ప్రజలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మండలంలోని గ్రామపంచాయితీలోనూ జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.
అల్లంపూర్ కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మంజుల జెండా ఆవిష్కరణ చేసి అమరుల త్యాగాల ఫలితమే ప్రత్యేక రాష్ట్రంకి కారణమై వారు పేర్కొన్నారు. మండల అభివృద్ధి అధికారి పద్మావతమ్మ, అధికారులు, జెండావిష్కరణ చేశారు.

## రెవెన్యూ సదస్సులు

**ప్రజాపక్షం/ఉండవెల్లి:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి చట్టం తీసుకొచ్చిందని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు అలంపూర్ తాసిల్దార్ మంజుల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అలంపూర్ మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో రైతు రెవెన్యూ సదస్సులు ఈ క్రింది విధంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. మూ దున ర్యాలంపాడు నాలుగున భీమవరం ఐదున జిల్లెల్లపాడు ఆరు నా బైరంపల్లి ఇమాంపూర్ తొమ్మిది నా ఉట్కూరు 10న బుక్కాపూర్ 11న సుల్తానాపురం 12న గుంది మల్ల 13న సింగవరం 16న కోనేరు 17న కాశీపూర్ 18న లింగన్నవాయి 19న అల్లంపూర్ 20న క్యాతూరు గ్రామాలలో అధికారులతో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## రాములు ఆశయసాధనకు అంకితం కావాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** తెలంగాణ సాయుధ పోరాట యోధులు హుజూర్‌నగర్ మాజీ సర్పంచ్ చింతలపూడి రాములు ఆశయ సాధనకై ప్రతిఒక్కరూ అంకితం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో చింతలపూడి రాములు 42వ వర్ధంతి వేడుకలను హుజూర్‌నగర్ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడారు. నీతికి నిజాయితీకి నిలువుటద్దం చింతలపూడి రాములు అని తాను నమ్మిన ఆశయం కోసం సిద్ధాంతం కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు,బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధూళిపాళ ధనుంజయ్ నాయుడు,మామిడి వెంకటేశ్వర్లు,మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లీశ్వరీ,దొంతగాని సత్యనారాయణ,సిహెచ్ సుధాకర్,యల్లావుల రమేష్,మామిడి వెంకయ్య,జడ వెంకన్న,జక్కుల శ్రీనివాస్,చెన్నగాని సైదులు,వెంకటేశ్వర్లు,కత్తి శ్రీనివాస్ రెడ్డి,మామిడి నర్సయ్య,జడ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేటి నుండి భూ భారతి రెవెన్యూ సదస్సులు

**ప్రజాపక్షం/చందంపేట;** నేటి నుండి ఈనెల 12 వరకు చందంపేట మండల పరిధిలోని 17 రెవెన్యూ గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల భూ సమస్యలు పరిష్కరించనున్నట్లు చందంపేట తహశీల్దార్ శ్రీధర్‌బాబు తెలిపారు. రైతులందరు గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సదస్సులకు హాజరై తమ సమస్యలు చెప్పినట్లయితే వాటికి సంబంధించిన దరఖాస్తు ఫారంలు ఇచ్చి వివరాలు తెలుసుకొని సమస్యలు పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. నేడు చందంపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉదయం 9 గంటలకు తహశీల్దార్ శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో భూ భారతి రెవెన్యూ సదస్సు ప్రారంభం అవుతుందని మండలంలోని 4/06/2025 తేదిన బొల్లారం పట్టి గ్రామంలో, 5/06/2025 తేదిన తేల్దేవరపల్లిలో, 6/06/2025 తేదిన కొత్త తేల్దేవరపల్లి గ్రామంలో, 9/06/2025 తేదిన యల్మలమంద గ్రామంలో, 10/06/2025 తేదిన రేకులగడ్డ గ్రామంలో, 11/06/2025 తేదిన కంబాలపల్లి గ్రామంలో, 12/06/2025 తేదిన పొగిళ్ల గ్రామంలో 13/06/2025 తేదిన రేకులవలయం గ్రామంలో స్పెషల్ అధికారిగా తహశీల్దార్ అందుబాటులో ఉంటారని, 03/06/2025 తేదిన మూడుదండ్ల గ్రామంలో, 4/06/2025 తేదిన గుంటిపల్లి గ్రామంలో, 5/06/2025 తేదిన పోలేపల్లి గ్రామంలో, 6/06/2025 తేదిన గాగిలాపురం గ్రామంలో, 9/06/2025 తేదిన చిత్రియాల గ్రామంలో, 10/06/2025 తేదిన అచ్చంపేట పట్టి గ్రామంలో, 11/06/2025 తేదిన మూర్పునూతల గ్రామంలో, 12/06/2025న పాత మూర్పునూతల గ్రామంలో స్పెషల్ అధికారి డిప్యూటి తహశీల్దార్ గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని రైతులు అందుబాటులో ఉండాలని సూచించారు.



## సిపిఐ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/వలిగొండ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) యాదగిరిగుట్ట కార్యాలయంలో జాతీయ జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళెం కృష్ణ ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు బండి జంగమ్మ, సిపిఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, మున్సిపల్ మాజికో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు మునుకుంట్ల నర్సమ్మ, ప్రధాన కార్యదర్శి ఆరే పుష్ప, కాపీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పబ్బాల రాజు, పట్టణ అధ్యక్షులు పబ్బాల రాములు, దుశెట్టి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ పాస్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వీరేశం



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై నిర్మిస్తున్న రోడ్డు వంతెనకు అండర్ పాస్ నిర్మాణాల పనుల తీరును సోమవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పరిశీలించారు. ఇటీవల పట్టణంలోని అఖిల పక్షనాయకులు, వ్యాపారస్థులు ప్రజల సౌకర్యార్థం అండర్ పాస్ నిర్మాణాల కోసం ఎంఎల్ఏ వీరేశంను అభ్యర్థించగా ఆయన పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి సమస్యను పరిష్కరించడం జరిగింది. కాగా బస్టాండ్ ఎదురుగా నిర్మించనున్న అండర్ పాస్ పనులను ఆయన పరిశీలించారు. అక్కడే ఉన్న ఇంజనీర్ ప్రవీన్, సూపర్‌వైజర్ బేస్వందర్ సింగ్‌లను కలిసి పని వివరాలను తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా రోడ్డు పనులు పూర్తి అయ్యేలా చూడాలని వీరేశం సూచించారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు, నాయకులు కాటం వెంకటేశం, జడల చినమల్లయ్య, కాటం వెంకటేశం, ఎద్దులపురి కృష్ణ, రెమిడాల లింగస్వామి, బోడ స్వామి పాల్గొన్నారు.

## అగమ్య గోచరంగా గోపాల మిత్రల పరిస్థితి

నెలలు గడుస్తున్నా అందని వేతనం...
ఆర్థిక ఇబ్బందుల్లో కుటుంబాలు
తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వేతనాలు చెల్లించాలి... వంగూరి గోవింద్

**ప్రజాపక్షం/గుండాల:** తెలంగాణ రాష్ట్రంలో గోపాల మిత్రల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని, నెలలు గడుస్తున్నా నేటికి వేతనాలు అందక గోపాల మిత్రల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాయని యాదాద్రి భువనగిరి జిల్లా గోపాల మిత్రల గౌరవ అధ్యక్షులు వంగూరి గోవింద్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం అక్టోబర్ నెల నుండి నేటికి గోపాల మిత్రలకు వేతనాలు అందలేదని చాలి చాలని వేతనాలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో వేతనాలు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురిఅవుతున్నారని ఆయన అన్నారు. క్షేత్ర స్థాయిలో పశువులకు వైద్యచికిత్స లు నిర్వహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 2001లో గోపాల మిత్ర పథకానికి శ్రీకారం చుట్టిందని, పశు వైద్యశాలలకు దూరంగా ఉన్న గ్రామాలలో పశువులకు వైద్య సేవలు అందించేందుకు మండలాలలో ఆసక్తి కలిగిన కొందరిని గోపాల మిత్రలుగా నియమించి, సీజన్‌లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వ్యాధి నిరోధక టీకాల సమయంలో గోపాల మిత్రలు వైద్యులకు సహాయకులుగా పనిచేస్తూ వస్తున్నారని. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక 2019 నవంబర్ నుండి రూ. 8500లకు వారి వేతనాలు పెంచారని, 2021లో పిఎఫ్‌తో కూడిన వేతనం రూ. 11,050లను గోపాల మిత్రలకు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నారు. రెగ్యులర్ అవుతుందనే ఆశతో చాలీ చాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్న తరుణంలో గత సంవత్సరం అక్టోబర్ నెల నుండి నేటికి గోపాల మిత్రలకు వేతనాలు అందకపోవడంతో గోపాల మిత్రలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించి పెండింగ్ వేతనాలు అందజేసి ప్రతి నెల వేతనాలు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి





**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** దేశంలో తెలంగాణ అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పి జితేందర్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి న్యూఢిల్లీ మరియు ప్రభుత్వ సలహాదారు క్రీడా వ్యవహారాలు ఎపి జితేందర్‌రెడ్డి , నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి , క్రీడా వ్యవహారాల సలహాదారు ఎపి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదకొండేళ్లు పూర్తయిన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలకు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణను భారతదేశంలోనూ ప్రపంచస్థాయిలోను అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌తో ముందుకు సాగుతోందని తెలిపారు. అంతకు ముందు స్మృతి వనంలోని అమరవీరుల స్మారక స్థూపానికి, జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ వద్ద గల 1969 తొలిదశ తెలంగాణ ఉద్యమములో తమ ప్రాణాలను అర్పించిన పాస్యం నర్వ రెడ్డి, కొట్టం వేణుగోపాల్ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ బి,యం సంతోష్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుచ గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ శాసనసభ్యులు, విజయుడు అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డిఓ అలివేలు, గద్వాల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్ల హనుమంతు, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడప్ప, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురువును సన్మానించిన పూర్వ విద్యార్థులు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని కొల్‌ముంతల్‌పహాడ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసి ఎంతో మంది విద్యార్థులను డాక్టర్లు, ఇంజనీర్లు, జడ్జీలు, ఉపాధ్యాయులుగా తీర్చిదిద్ది పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు పులిజాల వెంకట రమణ చంద్రకళను పూర్వ విద్యార్థులు పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మెమోంటోలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసమావేశంలో ఎంఈవో నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ సమాజానికి ఉత్తమ పౌరులను అందించే అవకాశం ఒక్క ఉపాధ్యాయుని చేతులోనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్‌ముంతల్ పహాడ్ మాజీ సర్పంచ్ మాడ్గుల యాదగిరి, మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, నారాయణరెడ్డి, జడ్జి వస్కుల శ్రీనయ్య, డాక్టర్ రవీంద్ర, నల్ల నర్సింహా, నరేందర్, పిడి జ్యోతి, నర్సింహా, యాదగిరి, మల్లేష్, రాంబాబు, శ్రీను, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక భారమైన ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం



**-రైతులకు రూ. 35వేల కోట్ల నిధులు అందించాం**
**-పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న కలెక్టర్‌కు ప్రత్యేక అభినందనలు**
**-రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి తుమ్మల**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** గత పాలకులు రాష్ట్రంపై మోపిన ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం ఖమ్మం నగరంలోని భక్తరామ దాసు కళాక్షేత్రంలో నిర్వహించిన ఖమ్మం నియోజక వర్గ స్థాయి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మేయర్ పునుకొల్లు నీరజ, ప్రజా ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వీడియో రూపంలో ప్రదర్శించారు. ఖమ్మం నియోజక వర్గ వార్షిక నివేదికను తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ పోలీస్ కుటుంబం నుంచి వచ్చినప్పటికీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతులు, మహిళలు ప్రజల అవసరాల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ ఒక సామాన్యుల ప్రజల్లో కలిసిపోతున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను ఏ రకంగా అమలు చేస్తే జిల్లా ప్రజలకు మేలు చేయవచ్చు అని ఆలోచించి మానవతా కోణంతో కలెక్టర్ నిర్ణయం తీసుకుంటున్నారన్నారు. ఏడాది కాలంలో ప్రజల్లో కలెక్టర్‌గా మంచి పేరు సంపాదించారని ప్రశంసిస్తూ అభినందించారు. ఖమ్మం నియోజక వర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలపై రూపొందించిన నివేదిక ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే ప్రజల ఆకాంక్షల మేరకు నూతన పథకాలను మహిళలు, రైతులు, యువకులు కేంద్రంగా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. గత పాలకుల నుంచి వచ్చిన ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షల మేరకు రుణమాఫీ, రైతుభరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు. ఏడాది కాలంలో రైతులకు రూ. 35వేల కోట్లకు పైగా నిధులు నేరుగా అందించామన్నారు. ప్రస్తుతం రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు, ఇతర ఎరువులు సబ్సిడీపై రైతులకు అందిస్తున్నామన్నారు.అభివృద్ధి కోసం ఏడాదికి ప్రభుత్వం రూ. 40వేల కోట్లు ఖర్చు చేస్తుందని దీనిని సక్రమంగా వినియోగించుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500లకు గ్యాస్ సిలెండర్ సరఫరా చేస్తున్నామన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని త్వరగా పూర్తి చేసి రైతులకు నీటిని అందిస్తామని తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణం ప్రణాళిక ప్రకారం పూర్తి చేస్తామన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు డివిజన్, వార్డు పరిధిలో ప్రభుత్వం ద్వారా ఎవరికి ఎలాంటి లబ్ధి జరిగిందో వివరాలు సేకరించాలన్నారు. పేద ప్రజలు ప్రభుత్వం పై పెట్టుకున్న విశ్వాసం నెలకొల్పేలా పాలన సాగాలన్నారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అమ్మాయిపుడితే పండుగ వాతావరణం ఉండాలనే లక్ష్యంతో మా పాప మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని ఖమ్మంజిల్లాలో గత 12 వారాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా అధికారులు ఆడపిల్ల పుట్టిన ఇండ్లకు వెళ్లి స్వీట్ బాక్స్ అందించి తల్లిదండ్రులను సన్మానించడం ద్వారా అమ్మాయి పుట్టడం ఒక అదృష్టంగా భావించేలా కృషి చేస్తున్నామన్నారు. ఇందిరా మహిళాశక్తి కార్యక్రమం క్రింద వినూత్న కార్యక్రమాలను అమలుచేస్తున్నామని తెలిపారు. స్త్రీ టీస్టాల్, షీరాక్స్ సెంటర్, క్యాంటీన్ వంటి నాలుగు వేలకు పైగా వ్యాపార యూనిట్లను మహిళా సంఘాల ద్వారాఏర్పాటు చేశామని తెలిపారు. ఇటీవల ఖమ్మం మహిళా మార్ట్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించామన్నారు. రికార్డు స్థాయిలో జిల్లాలో వరిసాగు జరిగిందని 300 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు రెండు సీజన్లకు కలిపి రూ. 150 కోట్లకు పైగా సన్నరకం ధాన్యానికి బోనస్ అందించామన్నారు. రేషన్ ద్వారా ప్రజలకు సన్నబియ్యాన్ని సరఫరా చేస్తున్నామన్నారు. లాభదాయక వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పి సిఈవో దీక్షారైనా తదితరులు ప్రసంగించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నిర్వహించిన కళా ప్రదర్శనలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. మహిళా సంఘాలకు రూ. 10కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కును మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహరా, అసిస్టెంట్ కమిషనర్ షఫీవుల్లా, డిప్యూటీ సిఈవో నాగపద్మజ, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ముగిసిన అంకమ్మతల్లి జాతర

**-కోలాహలంగా తరలివచ్చిన భక్తులు**
**-అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కూనంనేని**



**ప్రజాపక్షం/సుజాతనగర్:** భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారామై యున్న కొర్లపాటి అంకమ్మ దేవి మహా లక్ష్మమ్మ జాతర మహోత్సవం గత వారం రోజుల నుండి ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకుని సోమవారంతో ముగిసిం ఎడ్ల ప్రభ బండ్లతో అందంగా అలంకరించినటువంటి ట్రాక్టర్లతో దూర ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. శివశక్తుల పూనకాలు, మంగళ వాయిద్యాలు, డబ్బు చప్పుళ్లతో అంకమ్మ తల్లి కి జై అంటూ నామ స్మరణలతో రాఘవపురం గ్రామమంతా మారు మోగిపోయింది. 300 సంవత్సరాల చరిత్ర కలిగిన అమ్మవారు మహిమాన్వితమైన తల్లిగా భక్తుల నమ్ముతున్నారు. ఆ గ్రామంలో ప్రతి రెండేళ్లకు ఒకసారి గ్రామస్తులంతా సమన్వయంతో అంకమ్మ మహాలక్ష్మమ్మ జాతరను నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకులు చొప్పకట్ల జనార్ధన్ శర్మ శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిరోజు ప్రత్యేక పూజలు అర్చనలు, అభిషేకాలు, గ్రామోత్సవం, నవగ్రహ హోమాలు గ్రామ దేవత ఆహ్వానము, తీర్థ ప్రసాదాలు, వినియోగము పూజా కార్యక్రమాలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. చివరి రోజు సోమవారం ప్రాత :కాలార్చన, కుంకుమార్చన, శివార్చన, మహాలక్ష్మమ్మ గుడి దగ్గర బందారం అంకమ్మ వద్దకు తీసుకువచ్చారు. అంకమ్మ మహాలక్ష్మి ఉద్వాసనలు కొర్ర బండి పూజ ద్వారా అమ్మను సాగనంపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇంతటితో జాతర మహోత్సవం ముగిసింది. సుజాతనగర్, చంద్రుగొండ, జూలూరుపాడు, కొత్తగూడెం, పాల్వంచ మండలాలతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భక్తులు వేలాదిగా తరలివచ్చారు. చుట్టుపక్కల గ్రామాలలో బంధువులు రావడంతో కుటుంబ సభ్యులలో పండగ వాతావరణం నెలకొంది. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబిర్ పాషా సిపిఐ నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. రాఘవపురం అంకమ్మ మహాలక్ష్మమ్మ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ ఆదేశాలతో చుంచుపల్లి సిఐ రాయల వెంకటేశ్వర్లు, సుజాతనగర్ ఎస్సై మాలోత్ రమాదేవి, చుంచుపల్లి ఎస్సై రవి, పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా తెలంగాణ ఆవతరణ దినోత్సవం




**ప్రజాపక్షం/అశ్వాపురం:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య నేతృత్వంలో జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి, అభివాదం చేస్తూ అరవై ఏళ్ళ తెలంగాణ ప్రజల కలలను సాకారమయ్యేలా అసువులు బాసిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, స్మృతి నివాళులర్పించి ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రసాదించిన తల్లి సోనియమ్మకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలతో తెలంగాణ నినాదాలతో జై కొట్టారు. ఈకార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో అలసత్వం వహిస్తే చర్యలు

**డిండి పిహెచ్‌సి, భవిత సెంటర్, తెల్కాపూర్, డిండి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**ప్రజాపక్షం/డిండి;** ప్రభుత్వ ధాన్యపు కొనుగోలు సెంటర్లలో ధాన్యాన్ని వీలైనంత త్వరగా కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, కొనుగోళ్లలో సిబ్బంది అలసత్వం వహిస్తే చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సోమవారం డిండి మండలంలోని తెల్కాపూర్, డిండి ధాన్యం కొనుగోలు కేంద్రాలనుఆమె పరిశీలించారు. అక్కడున్నటువంటి సిబ్బందితో మాట్లాడి ధాన్యపు కొనుగోళ్లకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా ధాన్యాన్ని తరలించాలని వర్షాలు పడే వీలుందని రైతుల పంట నష్టపోకుండా ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించాలని సూచించారు. లారీల కొరత లేకుండా త్వరితగతిన ధాన్యాన్ని తరలించాలని అధికారులకు సూచించారు. అనంతరం డిండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడున్నటువంటి అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, హెచ్‌పిపరిసరాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. అనంతరం మండల విద్యా వనరుల కేంద్రంలోని ఏర్పాటు చేసిన భవిత సెంటర్‌ను ఆమె పరిశీలించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారి వెంకటేష్, జిల్లా మేనేజర్ హరీష్, జిల్లా విద్యాధికారి బిక్షపతి, జిల్లా సహకార అధికారి పత్యానాయక్, ఆర్డీవో రమణారెడ్డి, తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపిడివో వెంకన్న, ఎంఈవో గోప్యానాయక్, ఏవో రెహానా, డిటిసివస్ శ్రీనివాస్‌గౌడ్, ఏఈవోలు, సిఈవోలు బాల్‌రెడ్డి, అంతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన తరగతి గదులకు రూ.25 వేలు విరాళం

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 1985/86 పదవ తరగతి కి చెందిన పూర్వవిద్యార్థులు ఆర్థిక సాయం అందజేశారు. సోమవారం చదువుకున్న పాఠశాలలో నూతన గదులు నిర్మిస్తుండడంతో రెండు గదుల రేకుల నిర్మాణానికై 1985/86 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వవిద్యార్థులు రూ. 25,000/ఆర్థిక సాయం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములుకు అందజేశారు. అందజేసిన వారిలో పాల్వాయి ప్రసాద్ , పుల్లెంల ముత్తయ్య, అజీజ్, కొప్పు యాదగిరి, బందారు శ్రవణ్, రషీద్ లు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** అజాగ్రత్తగా బైక్ నడుపుతూ జర్గిన రోడ్డు ప్రమాదంలో అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన నార్కట్‌పల్లి పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కట్టంగూర్ మండలం పామనగుండ్ల గ్రామానికి చెందిన యువకుడు అజాగ్రత్తగా బైక్ నడుపుతూ ముందున్న మరో బైక్‌ను ఢీకొట్టడంతో రోడ్డు డివైడర్‌పై పడగా, తలకు బలమైన గాయం తగిలి తీవ్ర రక్తస్రావంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది.

## తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ప్రభుత్వ కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నారు. సోమవారం పదకొండేళ్ల పూర్తయి పన్నెండో సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఏళ్లకేళ్లుగా సాగిన తెలంగాణ ఉద్యమంలో పాలు పంచుకున్న కవులు, కళాకారులు, విద్యార్థులు,ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు,కార్మికులు,మహిళలు రాజకీయ పార్టీల నాయకులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ముందు ఎంపిడివో ఉమేష్ కుమార్ , తహశీల్దార్ కార్యాలయం ముందు తహశీల్దార్ వెంకటేశ్వర్లు అధివిధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందు అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి అవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జెడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజీ ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జె. భరత్ గౌడ్, మేడబోయిన శ్రీను, ఆహ్మద్ పటేల్, ఎండి సర్వర్ అలీ, చింతపల్లి బయ్యన్న, రాధారపు బిక్షపతి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చండూరు:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం చండూరు మున్సిపాలిటీ చౌరస్తాలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్ జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుంటి వెంకటేశం , తేలుకుంట్ల జానయ్య , తేలుకుంట్ల చంద్రశేఖర్ , పున్న సైదులు , భూతరాజు స్వామి , వెంకన్న , ఇరిగి రామన్న , ఇరిగి రామకృష్ణ , జగదీష్ , పోలే లోకేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.